ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
శనివారం | జూన్ 27, 2026 | సంపుటి : 7 | సంచిక : 26 | పేజీలు : 2

## డ్రగ్స్ బారిన పడొద్దు

- జీవితాన్ని నాశనం చేసుకోవద్దు
- ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 లో





ఓసిటీలో కుడా రెసిడెన్షియల్

## ప్లాట్ల వేలం

- 39 ప్లాట్లు విక్రయం..
- గజానికి గరిష్ఠంగా రూ.75 వేల ధర నమోదు

**హన్మకొండ, ఆయుధం:** వరంగల్‌లోని ఓసిటీ టౌన్‌షిప్‌లో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలం జరిగింది. ఈ వేలంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి, పాల్గొని వేలం ప్రక్రియను పర్యవేక్షించారు. మొత్తం 45 రెసిడెన్షియల్ ప్లాట్లను వేలానికి ఉంచగా, వాటిలో 39 ప్లాట్లు విక్రయమయ్యాయి. వేలంలో గజానికి గరిష్ఠంగా రూ.75,000 ధర నమోదు అయింది. ప్లాట్లకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస (అప్‌సెట్) ధర గజానికి రూ.48,000గా ఉండగా, అన్ని ప్లాట్లు ఆ ధర కంటే అధిక ధరకే విక్రయమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కుడా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నాణ్యమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లకు మంచి డిమాండ్ ఉండటం నగర అభివృద్ధికి సానుకూల సంకేతమని పేర్కొన్నారు. వేలం ప్రక్రియను కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు లు పారదర్శకంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.

### యుని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం జూలై 5కు వాయిదా

ఉనికిచర్లలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ (ఆదివారం) నిర్వహించాల్సి ఉన్న యూని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలంను *జూలై 5వ తేదీ (ఆదివారం)కి వాయిదా వేసినట్లు కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల కొనుగోలుపై ఆసక్తి ఉన్న వారు ఈ మార్పును గమనించి, జూలై 5న నిర్వహించనున్న యూని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలంలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.



పద్మశాలీ ఉద్యోగులు

## ఐక్యంగా ముందుకెళ్లాలి

- పరస్పర సహకారం అందించుకోవాలి
- పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయాలి
- పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు

హైదరాబాద్, ఆయుధం: పద్మశాలి ఉద్యోగులు ఐక్యతగా ఉంటూ పరస్పరం సహకారం అందించుకోవాలని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వకుల సాళి సమాజ భవనం, కామినేని చౌరస్తా, LB నగర్ హైదరాబాద్ నందు జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పద్మశాలి ఉద్యోగులు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని, సమాజ సేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల్లో అధ్యక్ష కార్యదర్శులు చేసిన సేవలను వివరించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ, కుల బాంధవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సభాధ్యక్షులు ఎంగండ్ల రాహుల్ కుమార్, విశిష్ట అధ్యక్షులు బోద్దుల గంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, ఆర్గనైజేషనల్ కార్యదర్శి సిరందాస్ యాదగిరెందేర్, కోశాధికారి ఆలే బాలకృష్ణ, నాయకులు పిట్ట ఉమాదేవి, వన్నెలదాస్ శ్రీనివాస్, బొద్దుల గంగయ్య, గంజి రామ్మోహన్, ఆడేపు మల్లికార్జున్, మామిడాల రవి, కడవెను లక్ష్మీపతి, చింతగింది సుజాత, బొమ్మర హరిశంకర్, డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, దేవులపల్లి రాజేశ్వర్, ఉషకోయల రాజేందర్, చిలుక శ్రీనివాస్, నోముల చంద్రశేఖర్, ఆడేపు గంగాధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, గోక నాగేశ్వరరావు, ఆడేపు ప్రవీణ్ కుమార్, తిరుమల విజయ లక్ష్మీ, వల్లకొండ వెంకట్ రావు, గుండు సూర్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, గుండు శ్రీనివాస్, రాపోలు సోమేశ్వర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడం రవి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గుర్రపు రాజమౌళి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పున్న శ్రీనివాస్, చిలుక మధు, మెదక్ జిల్లా అధ్యక్షులు జెట్ల భాస్కర్, కోట వరప్రసాద్, నిజామబాద్ జిల్లా చౌకె వరప్రసాద్, ఆసం నవీన్, మహబూబ్నగర్ జిల్లా కంచె సుభాష్ చంద్ర, కుకుడాల బాలకృష్ణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బిట్ల రాజ రవి తేజ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిందం శ్రీనివాస్, వంగ రవీందర్, మంచిర్యాల జిల్లా పొన్న మల్లయ్య, బోగే సురేందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ, దూలం నటరాజ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెండెం శ్రీనివాస్, రచ్చ గణేష్ ప్రసాద్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, యెశాల విశ్వ కుమార్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బూర ఉమ శంకర్, గంగుల క్రాంతి కుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇప్పనపెల్లి మురళి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబత్తిని వెంకట రమణ రావు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.







## జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్‌గా టి. వెంకన్న

**వరంగల్, ఆయుధం:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం హెచ్‌ఎండీఏలో కోర్ అర్బన్ రీజియన్ & మెట్రో రైల్ విభాగం జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.వెంకన్న ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ నియమించింది. ఈ మేరకు ఇప్పటి వరకు జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్ పదవికి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఐఏఎస్ ను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిషనర్ టి.వెంకన్న త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఇద్దరు ఎస్ఐల బదిలీ

**వరంగల్, ఆయుధం:** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్.ఐ లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం దామెర పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ అయినవోలు పోలీస్ స్టేషన్కు బదిలీ కాగా, అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు అలాట్మెంట్ అయినా ఎస్ఐ వీరభద్ర రావుకు దామెర పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ అయ్యారు.



అభివృద్ధి పనులకు

## శంకుస్థాపన

**వరంగల్, ఆయుధం:** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ గుండు సుధారాణి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...16 వ డివిజన్ లోని కీర్తి నగర్ లో రూ.80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులతో పాటు ధర్మారం లోని గరీబ్ నగర్ లో రూ.11 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న మంచి నీటి పైపు లైన్ నిర్మాణ పనులకు, మొగిలిచర్ల ప్రాంతంలో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు, రెడ్డి పాలెం లో రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ మనీషా శివ కుమార్, ఈఈ సంతోష్ బాబు, హెచ్ఓ లక్ష్మారెడ్డి, డిఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణకు యువత ముందుకు రావాలి : సీపీ



2 లో



రాష్ట్ర కొత్త సీఎస్‌గా..

## సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు
- ప్రభుత్వ సలహాదారుగా నియామకం
- ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చిన సంజయ్ జాజు

**హైదరాబాద్, ఆయుధం:** రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా కొనసాగుతున్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజును ప్రభుత్వం నియమించింది.

### రాష్ట్రానికి పంపుతూ కేంద్రం నిర్ణయం

కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజును తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రధాన కార్యదర్శి పోస్టుకు సంజయ్ జాజుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ పేరును కూడా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. చివరికి సంజయ్ జాజు వైపే ఆయన మొగ్గు చూపారు.

### 2014 నుంచి కేంద్ర సర్వీసులో :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, కేంద్ర సర్వీసు నుంచి ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చారు. ప్రారంభంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సబ్ కలెక్టర్‌గా, పశ్చిమ గోదావరి కలెక్టర్‌గా, హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా పని చేశారు. 2014 నుంచి కేంద్ర సర్వీసులో ఉన్నారు. సంజయ్ జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు.

### సంజయ్‌జాజుకు అదనపు బాధ్యతలు

పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సంజయ్‌జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. సీఎంవోలోని స్పీడ్ విభాగం సీఈవోగా, పరిశ్రమలు పెట్టుబడుల విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. కాగా సీఎస్‌గా పదవీ విరమణ చేయనున్న కె.రామకృష్ణారావు ను ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియమించనున్నారు.

### 13 మంది ఐఏఎస్ ల బదిలీ

రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. చేనేత హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియామకమయ్యారు. విపత్తు నిర్వహణ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియామకం కాగా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఏడీ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె.చంద్రకళ, చేనేత, హస్తకళల జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా బి.అజిత్ రెడ్డి, టీజీ రెడ్కో వీసీఎండీగా ముషారఫ్ అలీ ఫారుఖీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా కె.గంగాధర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా టి.వెంకన్న, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్ నియమితులయ్యారు.




## పాఠ్యాంశంగా 'సర్'

- తొమ్మిదో తరగతి సాంఘికశాస్త్రంలో చేర్చిన ఎన్‌సీఈఆర్టీ

**జాతీయం, ఆయుధం:** ఎన్‌సీఈఆర్టీ కొత్తగా రూపొందించిన 9వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్య పుస్తకం లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను చేర్చారు. అర్హులైన పౌరులను ఓటర్ల జాబితా నుంచి విస్మరించకుండా.. అనర్హులెవరూ ఈ జాబితాలో చేరకుండా చూసే ప్రక్రియగా దీనిని పుస్తకంలో వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్లందరినీ, ముఖ్యంగా అవగాహన లేకపోవడం వల్ల ఓటరుగా నమోదు చేసుకోని లక్షలాది మంది 18ఏళ్లు నిండిన యువ ఓటర్లను జాబితాలో చేర్చినట్లు 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్' అనే పాఠ్యపుస్తకంలోని ఓ విభాగంలో పేర్కొన్నారు.

ఓటరు మరణం, నివాస మార్పు, నకిలీ నమోదు, శాశ్వతంగా ఆచూకీ తెలియకపోవడం వంటి వాటి ఆధారంగా కూడా 'సర్' పేర్లను తొలగిస్తుందని ఎన్‌సీఈఆర్టీ తన పాఠ్యాంశాల్లో పేర్కొంది. నకిలీ వార్తలు, తప్పుడు సమాచారం, బెదిరింపులు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించినందుకు భారత ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ) ప్రశంసించింది. 'స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు సవాళ్లు' అనే శీర్షికతో దేశంలోని విభిన్న ప్రాంతాల్లో విస్తరించి ఉన్న వేలాది పోలింగ్ కేంద్రాలు, వందలాది రాజకీయ పార్టీలతో 96.8 కోట్ల మంది ఓటర్లకు ఎన్నికలు నిర్వహించడం ఓ సవాలుతో కూడుకున్న పని అని పేర్కొంది.

### సర్‌కు నేటితో ఏడాది..

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను అమల్లోకి తీసుకువచ్చి.. నేటితో ఏడాది పూర్తయింది. మొదటిసారిగా బిహార్ ఎన్నికలకు ముందు పైలట్ ప్రాజెక్ట్‌గా సర్‌ను ఆ రాష్ట్రంలో ప్రారంభించారు. బిహార్‌లో దాదాపు 65 లక్షల నకిలీ పేర్లను తొలగించి.. ఈసీ ఓటర్ల జాబితాను రూపొందించింది. అనంతరం యూపీ, బెంగాల్, గుజరాత్, తమిళనాడు, కేరళ సహా 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ పూర్తయింది. తన విధుల్లో భాగంగా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి దాదాపు 6కోట్ల నకిలీ ఓటర్లను తొలగించింది. మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ఈ ప్రక్రియ కొనసాగుతోంది.



## కొండాను కలిసిన షతరంజి చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం

**హనుమకొండ, ఆయుధం:** షతరంజి చేనేత సహకార సంఘం మట్టెవాడ లి. కు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన నూతన పాలకవర్గం శుక్రవారం హనుమకొండ రాంనగర్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఏ ఆపద వచ్చిన వారికి అండగా నిలుస్తామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేత కార్మికుల అభ్యున్నతికి తమ వంతుగా సహాకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అండదండలు ఉంటాయని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో చిప్ప వెంకటేశ్వర్లు తో పాటు చేనేత సంఘం అధ్యక్షులు దువ్వల రాజేందర్, ఉపాధ్యక్షులు కూచన ఓదెలు, క్యాషియర్ మేరుగు లింగమూర్తి, కార్యదర్శి మండల శంకర్, డైరెక్టర్ ఆడెపు రాధ, అడిగొప్పుల సంపత్, దాసరి రాజశేఖర్, కూరపాటి సంపత్, బొల్లు సతీష్‌లు ఉన్నారు.



# డ్రగ్స్ బారిన పడొద్దు

- జీవితాన్ని నాశనం చేసుకోవద్దు
- ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆయుధం:** విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు. "తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు. ఈ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుంది" అని భట్టి విక్రమార్క అన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణంలో
# యువత ముందుకు రావాలి




**హనుమకొండ, ఆయుధం:** డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకోని సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె పరుగును వరంగల్ పోలీస్ కమిషనర్ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, కుడా చైర్మన్‌తో కలసి ప్రారంభించారు. ట్రై సిటీ పరిధిలోని యువత విద్యార్థులు పాల్గొన్న ఈ పరుగు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వరకు కొనసాగింది. ఈ పరుగులో ప్రతిభ కబరిచిన యువతకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికేట్లను అందజేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథి వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల సంబంధించి ప్రస్తుత సమాజంలో పెద్ద సమస్యగా మారిందని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవద్దని, ఒక్కసారి వాటిని వినియోగించడం ద్వారా యువత జీవితాలు అంధకారం మారుతాయని, ముఖ్యంగా మత్తు పదార్థాలను విక్రయాలు, వినియోగించడంలాంటి చర్యలకు పాల్పడి చిక్కుల్లో పడొద్దని, విద్యార్థులు కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలని, అదే విధంగా యువత తమ ఉన్నంత లక్ష్య సాధనకై కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ యువత చేడు వ్యసనాలను దూరంగా వుంటూ ఆరోగ్యంతో వుండాలని, మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండటంతో పాటు, ఇతరులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకై ఈగల్ ఫోర్స్ విభాగాన్ని చేయడమైనదని, ఎవరైన మాదకద్రవ్యాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 1908 నంబర్‌కు సమాచారం అందించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ వున్న యువత మత్తుకు దూరంగా వుండాలని, డ్రగ్స్‌కు బానిసలయ్యి వారి కుటుంబాలు, ముఖ్యంగా తల్లులు అనుభవించే వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈ పరుగులో పాల్గొన్న యువత, విద్యార్థుల మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సైనికుడిలా పనిచేస్తామని అంటు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ఈ కార్యక్రమానికి హాజరయిన ముఖ్య అతిథిలు మాదకద్రవ్యాల నిర్మూలనకై "ఐయాం యాంటీ డ్రగ్స్ సోల్జర" సెల్ఫీ పాయింట్ ఫోటోలు దిగి యువతను స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమములో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, టిజీ ఎన్‌పిడిసిఎల్ యం.డి వరుణ్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డా.సత్య శారద, చాహత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంట్రామిరెడ్డి, డిసిపిలు దార కవిత, అంకిత్‌కుమార్, అడిషినల్ కలెక్టర్ సంధ్య, అడిషినల్ డిసిపిలు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.








## సర్ లో ఓటర్ల హక్కులకు భంగం కలిగించొద్దు

- మ్యాపింగ్ కానీ ఓటర్లకు మరో అవకాశం ఇవ్వాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్, ఆయుధం: జిల్లాలో మ్యాపింగ్ కానీ ఓటర్లకు మరో అవకాశం కలిపించి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. అలాగే ఆక్రమణకు గురవుతున్న నర్సంపేట గ్రీన్ ల్యాండ్స్ భూములను రక్షించి అభివృద్ధి పరచాలని కోరారు. ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల సవరణలో భాగంగా మ్యాపింగ్ కానీ సుమారు 20 శాతం ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా మరోసారి అవకాశం కలిపించి ఓటు హక్కును కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) ప్రతినిధులను బూతు లెవెల్ ఏజెంట్లుగా నియమించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కుంటి సాకులతో అర్హులైన ఓటర్లను తొలగించకుండా సర్వే పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

జిల్లాలోని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు 40 ప్రదేశాలలో ఉన్న గ్రీన్ ల్యాండ్ అంగ అర్ధ అధికార బలం కలిగిన వ్యక్తులు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన స్థానిక మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని.. దాంతో గ్రీన్ ల్యాండ్స్ అన్యాక్రాంతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని కాకతీయ కళాశాల పక్కనే ఉన్న 30 గుంటల గ్రీన్ ల్యాండ్ కొంతమంది సామాజిక బలం కలిగిన వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. పేదలు తలదాచుకోవడానికి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట గ్రీన్ ల్యాండ్స్ కు హద్దులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రకృతి వనాలు, ఆట స్థలాలు, ఇతర కార్యక్రమాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వ స్థలాల రక్షణకు పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## జూలై 7న ఆలిండియా ఎమ్మార్పీఎస్ చలో ఈదుముడి

**హనుమకొండ, ఆయుధం**: జులై 7న ఆల్ ఇండియా ఎమ్మార్పీఎస్ ఉద్యమ పురిటిగడ్డ చలో ఈదుముడి మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సదస్సు కార్యక్రమం జేరిపోతుల విల్సన్ మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన.. చిట్టుపాక ప్రభాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ నిరుపేద వర్గాల ఆశాజ్యోతి మాదిగల పురిటిగడ్డ ఎంతోమంది మాదిగ అమరవీరుల త్యాగానికి చిహ్నం వర్గీకరణ కోసం అమరులైన మహేష్ మాదిగ, దామోదర్ మాదిగ, భారతక్క మాదిగ, రవి మాదిగ వర్గీకరణ సాధించే క్రమంలో వారిని స్మరించుకోవడానికి ప్రకాశం జిల్లా ఈదుమూరు గ్రామంలో సుమారు 50 వేల మందితో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. చరిత్రను స్మరించుకోవడం కోసం ప్రతి మాదిగ ఉపకులాల ప్రజలు ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి జులై 7న ఈదుముడి గ్రామానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. సంఘాన్ని బలోపేతం చేయడం కోసం రాష్ట్ర జిల్లా నాయకులకు నియామక పత్రం అందేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం, నాయకులు కలకోట్ల రమేష్, ఎడ్ల ఉపేందర్, ఎడ్ల సమయ, దాసరపు సారన్న, రవి, మైపాల్, మచ్చ వేణు, కుమ్మరి నాగేశ్వరరావు, శంకర్, యాదగిరి, కుమార్ స్వామి, అంజయ్య, రమేష్, వేణు, రవీందర్, కొమురయ్య, బెన్సన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## 'పాస్ పోర్టు ఫీజులను వెంటనే ఉపసంహరించాలి'


**వరంగల్, ఆయుధం;** కేంద్ర ప్రభుత్వం పాస్ పోర్ట్ ఫీజులను భారీగా పెంచడం దారుణమని వెంటనే ఉపసంహరించుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాస్ పోర్టు ఫీజులను పెంచుతూ విదేశీ వ్యవహారాల శాఖ గురువారం విడుదల చేసిన నోటిఫికేషన్ ను బట్టి 36 పేజీల పాస్ పోర్ట్ తీసుకోవడానికి లేదా రీ ఇష్యూ చేయించుకోవడానికి సాధారణ స్కీం కింద రూ.1500 ఉన్న ఫీజును రూ. 2500, తత్కాల్ కింద ఉన్న ఫీజు రూ.3500 నుండి రూ.5000 పెంచడం, 60 పేజీల పాస్ పోర్ట్ సాధారణ ఫీజు రూ.2000 నుండి రూ.3500 వరకు, తత్కాల్ ఫీజు రూ. 4000 నుండి రూ. 6000 వరకు పెంచడం ప్రజలపై పెను బారాలను మోపడమేనన్నారు. పాస్ పోర్ట్ పాడైపోయిన, కొత్తది తీసుకోవడానికి 36 పేజీల పాస్ పోర్టుకు సాధారణ విధానంలో రూ.5000, తత్కాల్ విధానంలో రూ. 7500, 60 పేజీల పాస్ పోర్టుకు సాధారణ విధానంలో రూ.6000,తత్కాల్ విధానంలో రూ.8500 పెంచారు. వీటిని జూలై 1వ తేదీ నుండి అమలు పరుస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వరంగల్లో అండర్ డ్రైనేజీని సత్వరమే పూర్తి చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య




**వరంగల్, ఆయుధం:** వరంగల్ నగరాన్ని వరద ముంపు నుండి శాశ్వతంగా నివారించడానికి అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసి ముంపు లేని నగరంగా తీర్చిదిద్దాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఉరుసుగుట్ట జిల్లా కార్యాలయంలో సింగారపు బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు అండర్ డ్రైనేజీ పై వాగ్దానాలు ఇస్తున్నాయని.. ఇప్పటివరకు పూర్తి కాలేదని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని.. మేము వస్తే పూర్తి చేపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి గెలిచిందన్నారు. 5000 కోట్లు నిధులు కేటాయించినట్లు ప్రకటించారు కానీ ఇంతవరకు పని పూర్తి కాలేదని అన్నారు. కేటాయింపులు కాగితాలకే పరిమితమైనయని ఆచరణలో అమలు కావట్లేదని అన్నారు. వర్షాలు పడితే మళ్లీ వరంగల్ నగరం లోని శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, లెనిన్ నగర్, రామన్నపేట, డీకే నగర్, మల్లు స్వరాజ్యం నగర్, రఘునాథ్ నగర్ తదితర ప్రాంతాలన్నీ నీట మునిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి అండర్ డ్రైనేజీ వ్యవస్థని పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరాన్ని గుడిసెలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని, నగరంలోని గుడిసె సెంటర్లలో నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడిసె ప్రాంతాలకు మౌలిక సౌకర్యాలు మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, సమస్యలన్నీ తీర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిన బాధ్యత ఉందని హామీల నుండి తప్పుకుంటే పేద ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలని.. 27న ఏకశిలా పార్కు నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, వలదాసు దుర్గయ్య, నమిండ్ల స్వామి, యారా ప్రశాంత్, బోళ్ల సాంబయ్య, ఆరూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిలిప్పీన్స్‌లో భూకంపం

- 6.5 తీవ్రత నమోదు

**జాతీయం, ఆయుధం:** దక్షిణ ఫిలిప్పీన్స్‌ను భారీ భూకంపం వణికించింది. మిందనౌలో శుక్రవారం సంభవించిన భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైంది. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (GFZ) భూకంప లోతును 29 కిలోమీటర్లుగా నివేదించింది. భూప్రకంపనలు రావడంతో ప్రభావిత తీర ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన అధికారులు.. తక్షణమే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టంపై వివరాలు వెలువడాల్సి ఉంది. కొన్ని వారాల క్రితం ఇదే ప్రాంతంలో భూకంపం సంభవించడంతో 80 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.



## వెనెజువెలాలో భూకంపం..
# 589కి చేరిన మరణాలు

**జాతీయం, ఆయుధం:** వెనెజువెలాలో భూకంపం (Earthquake) పెను విషాదం నింపింది. ఈ భూ విలయం సృష్టించిన విధ్వంసంలో మృతుల సంఖ్య 589కి పెరిగింది. గాయపడిన వారి సంఖ్య 3 వేలు దాటింది. ఈ మేరకు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వివరాలను వెల్లడించారు. అత్యంత తీవ్రంగా దెబ్బతిన్న లా గువేరా ప్రావిన్సులో సహాయక చర్యల కోసం సైనికులను మోహరిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు శిథిలాల కింద వందలాది మంది చిక్కుకుపోయినట్లు అక్కడి ప్రభుత్వం అంచనా వేస్తోంది. గల్లంతైన వారి వివరాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌లో ఇప్పటివరకు దాదాపు 50 వేల మంది పేర్లు నమోదైనట్లు సమాచారం.

లా గువేరా నగరంలోనే దాదాపు 100కుపైగా భారీ భవనాలు నేలమట్టమైనట్లు అంచనా. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సాధ్యమైనంత త్వరగా బయటకు తీసేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు వెనెజువెలా చేరుకున్న పలు విదేశీ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ఈ కష్ట కాలంలో వెనెజువెలాకు భారత్ ఆపన్న హస్తం అందించింది. ఆ దేశానికి ఔషధాలు, వైద్య పరికరాలతో ప్రత్యేక సైనిక బృందాన్ని పంపించింది.

## విద్యార్థుల సంక్షేమం కోసమే ఎఐఎస్ఎఫ్

- కూల్చిన ఇండ్ల చోటనే పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలి
- ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు



**హనుమకొండ, ఆయుధం:** విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసమే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) పనిచేస్తోందని, గుండ్ల సింగారంలో ఇండ్ల కూల్చివేతతో నిరాశ్రయులైనా విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని, కూల్చిన ఇండ్ల చోటనే పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ మండలం గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇటీవలే కాలంలో ఇండ్ల కూల్చివేతతో నిరాశ్రయులైనా కుటుంబాల విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు 500 నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, విద్యావసరాల వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు, అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ అధ్యక్షతన జరిగిన సభలో తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుండ్ల సింగారంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలు వేసుకొని నివసిస్తున్న 360 మంది పేదల ఇళ్ళను కూల్చి వేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం పేదల గుడిసెలు కూల్చి వేసే ముందు సర్వే నిర్వహించాలని, అనర్హులు ఉంటే తొలగించాలని, కానీ ఏమాత్రం సమాచారం లేకుండా ఒక్కసారిగా పేదల గుడిసెలపై బుల్డోజర్లతో దాడి చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ నిరాశ్రయులైన విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695